సూర్య నేటి దినపత్రిక 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 25, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

కనగల్,మేజర్‌న్యూస్‌ః మండల కేంద్రమైన కనగల్‌లో మంగళవారం నుంచి శ్రీ పార్వతి బండి రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి శంకర శర్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల మంగళవారం 25 ఉదయం 6గంటల నుండి గణపతిపూజ,శైవశుద్ధి మహాపుణ్యాహవాచనం, అంకుర్పాణ, అఖండ దీపారాధన,వాస్తు పూజ హోమం,బుధవారం మహాశివరాత్రి రోజున ఉదయం 6గంటలకు పంచామృత సహిత మహాన్యాస పూర్వక ఏకాది దశ రుద్రాభిషేకం,రాత్రి జాగరణ, భజన తదుపరి తీర్థప్రసాద వినియోగం, 27న ఉదయం ఎదుర్కోలు తదనంతరం శ్రీ పార్వతీ బండి రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం (తలంబ్రాలు) తదుపరి తీర్థప్రసాదాలు,రాత్రి నందిసేవ,28న అగ్నిగుండాలు,మార్చి 1 శనివారం దివ్యరథసేవ, గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

ఈ నెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో భాగంగా 25.02.2025 (మంగళ వారం) సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 (గురువారం) సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడం పై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్‌లో ఎవరు రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు, ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లా యేతర వ్యక్తులు ఎవరు జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని వెల్లడించారు. అలాగే మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి గురువారం సాయంత్రం 4 గంటల వరకు మిగతా 2లో

# క్షణ క్షణం ఉత్కంఠ...

## - టెన్నల్‌లోనే 8 మంది ప్రాణాలు...
## - దొరకని ఆచూకీ టెండర్‌లోనే రెస్క్యూ టీములు...
## - నిర్విరామంగా సాగుతున్న సహాయక చర్యలు...







*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

ఉమ్మడి నల్గొండ జిల్లాకు జీవనాధారంగా నిల్వవలసిన ఎస్ఎల్బీసీ సొరంగం పనులకు తరచు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. సొరంగ మార్గం పనులు వారం రోజుల క్రితం ప్రారంభం కాగా రెండు మూడు రోజుల క్రితం ఒక్కసారిగా సొరంగం కుప్పకూలింది దీంతో ఎనిమిది మంది సొరంగంలో చిక్కుకున్నారు. ప్రభుత్వం రిస్క్యూ టీములను ఏర్పాటు చేసి సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు ప్రభుత్వం ర్యాట్ హెూల్స్ మైనర్స్ రంగంలోకి దించుతుంది. అయితే ఎనిమిది మందిని రక్షించేందుకు ఆరుగురు సభ్యుల స్పెషల్ టీం వెళ్ళనుంది ఈ ప్రత్యేక బృందం ఢిల్లీ నుంచి సొరంగ మార్గానికి చేరుకొని ఎనిమిది మంది ఆచూకీ కోసం ప్రయత్నాలను ప్రారంభించింది. మూడవరోజు కూడా రిస్క్యూ టీం బృందాలు సొరంగంలో కూరుకుపోయిన మట్టిని నీటిని తవ్వే ప్రయత్నం చేస్తున్నారు. సంఘటనా స్థలంలో రాష్ట్ర రోడ్ల భవనాలు, సినీ ఆటోగ్రఫీ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యవేక్షించారు. ఎంత కష్టమైనా సొరంగంలో చిక్కిన ఎనిమిది మందిని కాపాడేందుకు ఉన్నతాధికారులు అన్ని మార్గాల ద్వారా రక్షించే ప్రయత్నం చేయాలని అధికారులను మంత్రి సందర్భంగా కోరారు. సొరంగ మార్గం బాధితులను రక్షించేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా జరిగిన టన్నెల్ ప్రమాద సంఘటనల్లో చిక్కుకున్న బాధితులను కాపాడిన నిపుణులను వారి అనుభవాలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోమటిరెడ్డితో పాటు సంఘటనా స్థలంలో మాజీ మంత్రి సీనియర్ నాయకులు కే జానారెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, జై వీర్ రెడ్డి, ఇండియన్ ఆర్మీ మేనేజర్ జనరల్ అజయ్ మిశ్రా, అరవింద్ కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఏదేమైనప్పటికీ మూడు రోజులుగా రెస్క్యూ టీం సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ముందుకు సాగడం లేదు. ప్రతిక్షణం ఉత్కంఠ కొనసాగుతుంది.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులను సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా, మండల ,గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదుదారులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. ముఖ్యంగా వెంటనే పరిష్కారం అయ్యే వాటికి తక్షణ పరిష్కారం చూపించాలని, పై స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి విషయాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఇదే విధంగా మండల ,గ్రామస్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కారం చేసినట్లయితే జిల్లాలోని పేద ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కాగా ఈ సోమవారం (67) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను అదనపు కలెక్టర్‌కు, జిల్లా అధికారులకు సమర్పించారు. ఈ సోమవారం వ్యక్తిగత అంశాలు, రెవెన్యూ, భూములకు సంబంధించిన అంశాలకు సంబంధించిన వాటిపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యాదాద్రి దేవాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన తొలి సీఎం కెసిఆర్

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : దేశానికి తలమానికనంగా యాదాద్రి దేవాలయాన్ని తొలి సీఎం కెసిఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆస్ట్రేలియాదేశానికి చెందిన ఓ సంస్థ గుట్టకు గ్రీన్ ఆపిల్ అవార్డును ప్రకటించింది. అత్యత్భుతమైన కట్టడాలు జరిగాయి. కొండ కింద ఎంతో గొప్పగా వసతుల కల్పన జరిగింది. గతంలో ఏ పాలకుడు కూడా పట్టించుకోలేదు. దేవస్థానం ఆలయ అదాయానికి గండి కొట్టారు. రూ.1300 కోట్ల ప్రభుత్వ ఖజానాతో ఏంతో సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు. గుట్టలో చుట్టూ ఏంతో గొప్పగా నిర్మాణం జరిగింది. సీఎం రేవంత్ మూడు సార్లు వచ్చినా ఆలయ అభివృద్ధి పై నోరు మెదపక పోవడం చాలా దారుణం అన్నారు. మిగతా 2లో

# పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : పులి సర్వోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న ఓటర్ ఉపాధ్యాయులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై బిజెపి అలుపెరుగని పోరాటం చేసిందని, 317 జీవో కోసం బిజెపి పార్టీ కార్యకర్తలపై అనేక కేసులు అయినా భయపడకుండా పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు శత్రు నాయక్, ఎమ్మెల్సీ ఎన్నికల మండల ప్రబారి కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శుల జక్కుల వెంకటేష్, ఏడుముల ఆంజనేయులు, డొంకెన రాజు గౌడ్, కందుకూరి చిన్న చలమయ్య, బినారం కనకయ్య, బొట్ల నరసింహ యాదవ్, గోనె కృష్ణ, ఆకుల భాస్కర్, పాముల రామచంద్రం, పాముల రవి, గోగికార్ శ్రీను పాల్గొన్నారు.

# హనుమాన్ పతాక ఆవిష్కరణ



మునగాల, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ కాశీ మహేశ్వర శ్రీ గోవిందంబ సమేత జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవము సందర్భంగా సోమవారం మొదటిరోజు దేవరం వెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు, పాశం భద్రాచలం హనుమాన్ పతాక ఆవిష్కరణ చేసి 47వ వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి మాట్లాడుతూ 26వ తారీకు బుధవారం రాత్రి 9 గంటల 30 నిమిషాలకు శ్రీ జగత్ జనని గోవిందామ పరమ పవిత్ర మూర్తి శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి కళ్యాణ మహోత్సవం జరుగునని, 27వ తారీకు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ జరుగును అని తెలిపారు ఈ శుభ కార్యమును పెద్ద ఎత్తున భక్తులు వచ్చి విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ, ప్రధానార్చకులు బాణాల లక్ష్మణ చార్యులు , అనంతోజు సుభాష్ చంద్రబోస్, ముత్యాల కృష్ణ, వేలాది వెంకటప్ప చారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎలక ప్రతాపరెడ్డి, ముత్యాల మంగమ్మ, సంధ్య, గోవిందమ్మ, సుజాత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యాదాద్రి దేవాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన తొలి సీఎం కెసిఆర్

(మొదటిపేజీ తరువాయి)

ఆలయ పునః ప్రారంభాన్ని సీఎం కెసిఆర్ ఎంతో గొప్పగా నిర్వహించారు. విమాన గోపురం బంగారు మయం చేయాలన్నది కెసిఆర్ సంకల్పం. విరాళాలు ఎన్ని సమకూరాయని చెప్పడంలేదు. యాదగురిగుట్టకు విమాన గోపురం సంప్రోక్షణకు మంత్రులు రాలేకపోయారు. కనీసం జిల్లా మంత్రి కనిపించలేదు. దేవస్థానాన్ని ప్రశాస్త్యం నాలుమూలాల చాటే విధంగా కుంభ సంప్రక్షణ జరగలేదు. సీఎం రేవంత్ రెడ్డి స్వామి వారిపైన భక్తి లేదు. ఇఓ పిలిస్తే వచ్చిన్నట్టుగా ఉంది. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులపై సీఎంకు చిత్త శుద్ధి లేదు. ఎంట్రీ ఫ్లై ఓవర్ నిర్మాణం పెండింగ్‌లో ఉంది. అది పూర్తి చేయాలి. నష్టపోయిన దుకాణాదారులకు 140లో 60 షాపులు ఇచ్చాము.. కానీ వారికీ మౌలిక వసతులు కల్పించడంలో విఫలం అయ్యారు. కల్యాణకట్టలో స్థానికులకు న్యాయం జరుగలేదు. ఇతర ప్రాంతాల వారికీ ఉద్యోగాలను కట్టబెట్టే ప్రయత్నం జరిగినది. దుకాణాలు కోల్పోయిన వారిని విస్మరించారు. పెద్దగుట్ట పైన ఒక్క కాటేజీ నిర్మాణం చేయలేదు. దాతలు ముందుకు వస్తున్నా అదిశగా ప్రభుత్వ ప్రయత్నం చేయడం పై విఫలమైంది. ఆదాయాన్ని పెంచాలంటే పబ్లిసిటీ చేయాలి కానీ మంత్రుల, ఎమ్మెల్యేల మెప్పు కోసం చేయడం ఈఓకు కరెక్టు కాదు.గుట్టలో జరిగే కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని డిమాండ్. దేవాలయ నిర్మాణానికి స్థపతులు శ్రమించారు. వారిని మరిచిపోయారు. వారిని పిలువకపోవడం సంస్కారం హీనం. ఈ కార్యక్రమంలో గడ్డమీది రవీందర్ గౌడ్, కాటంరాజు, శ్రీధర్, బూడిద సురేందర్ యాకుబ్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన పరిశీలన



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలైన ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపనను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ మండల అధికారులు ఎంపీడీవో రమేష్ దిన్ దయాల్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన సోమవారం పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మునగాల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, మండల అధికార ప్రతినిధి వేణుపల్లి వీరబాబు, సొసైటీ డైరెక్టర్ గట్టు, ఉపేందర్ రావు మాజీ యూత్ అధ్యక్షులు సోమపొంగుల గోపి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జీర్లపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన శక్తి మండల అధ్యక్షులు మహేష్‌నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసం

## - ఉప్పుల జానకి రెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని శివరాత్రి సందర్భంగా శివాలయం ఆవరణంలో గని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ కబడ్డీ పోటీలను సోమవారం ఉప్పుల జానకి రెడ్డి ప్రారంభించి వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం ఉత్సాహం వస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో యువత క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులు జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్లకోటయ్య, చిల్లం చర్ల ప్రభాకర్, చింతకాయల నాగరాజు గని యూత్ సభ్యులు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

మద్యం అమ్మకాలపై సేదం ఉంటుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించే మార్చి 3న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి ప్రకటనలో వెల్లడించారు.

# రైతులకు కాంటా వేసిన సన్న దాన్యానికి 500బోనస్ వెంటనే ఇవ్వాలి

## తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్లలో సన్న ధాన్యం కాంటా వేసి రెండు నెలలు దాటినా బ్యాంకు ఖాతాలలో జమ చేయక పోవడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు.. ప్రభుత్వం ఇస్తానన్న 500 రూపాయల బోనస్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.. గత పదనాలుగు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. రైతు భరోసా. రైతు రుణ మాఫీ. పూర్తి చేయలేదని. యాసంగి పంటకు కాలువ చివరి దాకా నిరీవ్వకుండా పంటలు ఎండి పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలం, మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నరేష్, వీరోజీ కొండగడుపుల నాగయ్య, మహేందర్, భాస్కర్, మట్టిపెల్లి వెంకట్, జటంగి రవి, గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు, గ్రామాలముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

# పేదల పెనిధి డాక్టర్ ర్యాకల శ్రీనివాస్




భువనగిరి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ యువ నాయకుడు, పేదల పెన్నిధి డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సేవా కార్యక్రమాలను తన గ్రామంలో భువనగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలోని పేదలకు తన ఆపన హస్తమును అందించుతున్న ప్రజా యువ నాయకుడు. ఇటీవల సురేపల్లి గ్రామమునకు చెందిన కొడెం భాస్కర్ గుండెపోటుతో మరణించిన విషయమును తెలుసుకొని, పచ్చర్ల బోడు తండా వాస్తవ్యులు గుగులోత్ శ్రీను అకాల మరణం చెందిన సందర్భంగా తన వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ రెండు కుటుంబాల సభ్యులకు అందించినారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజులలో తన శక్తి మేరకు పేద ప్రజలను ఆదుకుంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కేషవపట్నం రమేష్, బత్క అశోక్ మాజీ సర్పంచ్‌లు రెడ్డి నాయక్ భగవాన్, కోనూరు. ఆంజనేయులు, బొడ్డు మైసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చందర్ గోలియ, కొండూరు సత్యనారాయణ గౌడ్, కాసుల శంకరయ్య, పెంటయ్య, శశి కుమార్, రామలక్మయ్యా, కంది శంకర్, నరేష్, వెంకటేష్, లింగం శివాలాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు జాతరకు కోదాడ బస్ డిపో నుండి పది నిమిషాలకు ఒక బస్సు

కోదాడ, మేజర్‌న్యూస్ : మహా శివరాత్రి సందర్భంగా మేళ్లచెరువు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానానికి ఈ నెల 25, 26, 27 తేదీలలో కోదాడ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ డి శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ నుండి మేళ్లచెరువు కు 20బస్సులు మరియు హుజూర్ నగర్ నుండి మేళ్ల చెరువు కు 10 బస్సులు ఏర్పాటు చేశామని, ప్రతీ 10ని.లకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందన్నారు. మహిళా ప్రయాణికులు ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ తీసుకొని ప్రయాణించవచ్చు అని తెలిపారు. వివరాలకు 9959226302, 7780433533 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# స్వర్ణగిరి మహాక్షేత్రంలో ఐదవ రోజు బ్రహ్మోత్సవాలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : యదాద్రి తిరుమల దేవస్థానం శ్రీ స్వర్ణగిరి మహా క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఐదవ రోజైన సోమవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యారాధనలు పూర్తి చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మాన్ మానేపల్లి రామా రావు ద్వార తోరణ పూజ నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు. ఆలయంలోని యాగశాలలో చతుస్థానార్చన మూర్తి కుంభ హెూమములు నిర్వహించారు.

# గుర్రంపోడులో 26 మంది టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు'



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గుర్రంపోడు మండలంలో 26 మంది ఓటర్లు ఉన్నారని ఇంచార్జీ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ తెలిపారు. సోమవారము మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. మండలంఓ 18 మంది పురుషులు, 8 మంది మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. ఈ నెల 27న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ 199లో ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రభుత్వ ఆశయా లకు అనుగుణంగా పనిచేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. రోగులకు దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి. ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో వసతులు ఉండేలా చూసుకోవా లన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యం పై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎం.పి.పి.ఎస్. కొత్తపల్లిలో

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం పరిధిలోని ప్రాథమిక పాఠశాల కొత్తపల్లిలో స్వపరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలలోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యాధికారులుగా, ఉపాధ్యాయులు వేషధారణలో చాలా అలరించారు. వారు ఒక్క రోజే ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో ఎలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారో తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా చరణ్ తేజ్, జిల్లా విద్యాధికారిగా కోరెపాక సమంత, మండల విద్యాధికారిగా కడమంచి చరణ్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌గా భరత్, హెడ్మాస్టర్‌గా కె..కోమన వ్యవహరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.జె.నిర్మల మాట్లాడుతూ, మీరు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఇలాంటి మంచి ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని, కేవలం ఉద్యోగమే కాదు, సంఘ సేవ కూడా చేయడం అలవర్చుకోవాలని, క్రమశిక్షణ తో ఉన్నతంగా బతకాలని మిమ్ములను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులను కూడా మంచిగా చూసుకోవాలని కోరినారు. సమాజంలో మంచి వ్యక్తులుగా ఉంటూ బడికి, ఊరికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మాధవి, బి. దివ్యలక్ష్మి, ఓ.సరిత తదితరులు పాలొన్నారు.

# ఈ నెల 26 న స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర ఆంజనేయస్వామి దేవాలయం నందు ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి వార్షికకళ్యాణ మహోత్సవం, ఊరేగింపు జరుగుతుందని ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేదీన ఉదయం నాలుగు గంటలకు స్వామివారికి అభిషేక అర్చన కార్యక్రమం, రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణం జరుగుతుందని తెలిపారు.స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# టోల్‌గేట్‌ను ఎత్తివేయాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండలంలోని చిల్లేపల్లి వద్ద ఉన్న టోల్‌గేట్‌ను ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు



డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేషనల్ హైవే కోదాడ నుండి చిల్లేపల్లి టోల్‌గేట్ వరకు 38 కిలోమీటర్లు మాత్రమే ఉన్నదని,హైవే నుండి టోల్‌గేట్‌కు 60 కిలోమీటర్ల దూరంలో ఉండాల్సి ఉండగా 38 కిలోమీటర్లకి టోల్‌గేట్‌ను ఏర్పాటు చేయడం సరికాదని అందువలన టోల్‌గేట్‌ను వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు. టోల్‌గేట్ ఏర్పాటు చేస్తే ఉండాల్సిన నిబంధనలు పాటించడం లేదన్నారు. టోల్‌గేట్ పాయింట్ నుండి 20 కిలోమీటర్ల వరకు ప్రయాణికులకు ఉచిత సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికి అట్టి నిబంధనను ఎత్తివేస్తున్నారని, రూల్స్‌కు విరుద్ధంగా ఏర్పాటు చేసిన టోల్‌గేట్ ఎత్తివేస్తే సమస్య తీరిపోతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అమరారపు పున్నయ్య,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను,నాయకులు కొమర్రాజు వెంకట్,సిపిఐ నాయకులు గోరుగంతం శ్రీనివాస్, ఆకారపు జానకిరాములు,షేక్ భాష పాల్గొన్నారు.

# విద్యార్థులను క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలి



హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః విద్యార్థులను చిన్ననాటి నుండే క్రీడల్లో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు.సోమవారం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ విద్యార్థులకు సోమవారం నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరికి వ్యాయామం అవసరమని,దాని ద్వారా శారీరకంగా,మానసికంగా, ఉల్లాసంగా ఉండొచ్చు అన్నారు.విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా ఎస్ఐకి ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించారు. విద్యార్థులకు జరిగిన పలు క్రీడల్లో ఆనంద ఉత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పోసాని వెంకట రమణారావు, డీన్ ప్రేమ్‌సాగర్, ఇంచార్జిలు సంధ్య, నాగకన్య, ఉపాధ్యాయులు మమత,నాగ మల్లేశ్వరీ ,సునీత,నందిని,లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని లింగగిరి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2002-2003 సంవత్సరంలో 10 వతరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన నాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా,మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తుకొని,ప్రస్తుతం వారు చేస్తున్న సేవలను ఒకరినొక రు పాలు పంచుకున్నారు. 22 సంవత్సరాల తరువాత అందరం ఒకేసారి కలుసుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, స్వామి,మూర్తి ,పతాంజలి, దుర్గా,పూర్వ విద్యార్థులు జానీపాషా, కోటేశ్వరరావు,కనకారావు, నాగరాజు, వెంకటాచారి, నాగుల్‌మీరా, కమలాకర్, రాజ్యలక్ష్మి ,సఫియాభేగం, సుధా పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

దామరచర్ల,మేజర్‌న్యూస్ః నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనే శివరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, రీకార్డింగ్ డ్యాన్సులు,పాటలు,నాటకాలు, ఇతర అశ్లీల నృత్యాలను ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి నిర్వహించినట్లయితే అట్టి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

సూర్య



# మార్చిలో నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ - అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్**

*నల్గొండ జిల్లా బ్యూరో*

మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులతో కోరారు. సోమవారం అయన తన చాంబర్లో ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ,మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా, పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరగనున్నాయి. నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను 28722 మంది విద్యార్థులు రాయనుండగా, పదవ తరగతి పరీక్షలను 18666 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, పదవ తరగతి పరీక్షలకు 105 రెగ్యులర్ కేంద్రాలు,3 ప్రైవేటు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించగా, ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆర్టిఓ అధికారులు పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్లేందుకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్లను పదవ తరగతి పరీక్షలకు సిట్టింగ్ స్క్వాడ్లుగా నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్ ,పదవ తరగతి రెండు పరీక్షలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో ఇంటర్, పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎలాంటి పేపర్ లీకేజీ, మాస్ కాపీ ,మాల్ ప్రాక్టీస్ వంటివి జరగకుండా చూడాలని, ప్రైవేట్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ఫోన్ అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, విద్యు త్ ,మెడికల్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, సమాచార, పోస్టల్, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహాశివరాత్రి వేడుకల ఆహ్వాన పత్రిక, పోస్టర్ విడుదల




కోదాడ, మేజర్న్యూస్ : కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రాచీన భ్రమరాంబిక సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో నేటి నుండి ప్రారంభం కానున్న మహా శివరాత్రి వేడుకలకు సంబంధించి న కరపత్రాలు వాల్ పోస్టర్లను సోమవారం దేవాలయ కమిటీ విరవకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 25 నుండి మార్చి 1 వరకు ఉత్సవాలు జరగనున్నాయి అని తెలిపారు. ఫిబ్రవరి 25, మంగళవారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, అంకురారోపణ, ధ్వజారోహణ జరుగుతాయి. ఫిబ్రవరి 26, బుధవారం మహాశివరాత్రి తెల్లవారుజాము నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, ఉత్సవమూర్తులకు నవ కలశ స్నపనం, రుద్ర హెూమం, రాత్రి 8 గంటల నుండి దివిటీ ఉత్సవం, జ్వాలా తోరణం, ఎదుర్కోలు, వేద పండితుల చేత శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం జరుగుతుందని, ఫిబ్రవరి 27, గురువారం నవగ్రహ హెూమం, చండి హెూమం, రుద్ర హెూమం, దుర్గా హెూమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని ఫిబ్రవరి 28 శుక్రవారం కళ్యాణ మూర్తుల నంది వాహన సేవ, గ్రామంలో ఊరేగింపు మహెూత్సవం జరుగు తుంది అని, మార్చి 1 శనివారం పవళింపు సేవ, భజన కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ యాదా శ్రీనివాసరావు, దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, మునగ మధు, అమరబోయిన ఎర్రయ్య, నాగరాజు, యాదగిరి, గోపి, యాదా రమేష్, జూలూరి వెంకన్న చారి తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశీ క్షేత్రముగా విరాజిల్లుతున్న మేళ్లచెర్వులోని శ్రీస్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయం

**– ఆధ్యాత్మికతకు నిలయం శంభులింగేశ్వరస్వామి ఆలయం**

**– శిరస్సున గంగతో ఉద్భవించిన స్వామి శంభు లింగేశ్వరస్వామి**

**– ప్రతి ఏడాది వైభవంగా కొనసాగుతున్న మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలు**



మేళ్లచెర్వు,మేజర్న్యూస్ః పంచభూతాలలో కలిసి ఉండే శివలింగాలు చాలా అరుదుగా ఉంటాయి. అందులో మేళ్లచెర్వులోని దక్షిణా కాశీగా విరా జిల్లుతున్న శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయం ఒకటి. 12వ శతాబ్ధంలోనే ఆలయ నిర్మాణానికి పునాది పడిందని స్థల పురాణం తెలియజేస్తోంది. పూర్వం ఈ ప్రాంతమంతా దట్టమైన అడవులలో ఉండేది. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పశువుల కాపరులు, తమ ఆవులకు ఇక్కడికే మేతకు తీసుకవచ్చేవారు. వాటిని ఒకేచోట కట్టి ఉంచేందుకు ఒక కొట్టాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆవుల మందలోని ఒక ఆవు రోజు కొట్టంలోని గుండ్రాయి మీద పాలు అభిషేకిస్తూ ఉండటాన్ని గమనించిన కాపలాదారుడు పల్లె పెద్దలకు తెలియజేయాలని బయలుదేరాడు. ఆ రోజు రాత్రే పరమశివుడు పల్లె పెద్ద అయిన గంగనబోయిన మంగన్న, బోయన్నలకు స్వప్నంలో సాక్షాత్కరిస్తాడు. తాను పరమ శివుడుని, కొట్టంలో గుండ్రాయి రూపంలో కొలువై ఉన్నానని చెప్పి తనకు ఆలయాన్ని నిర్మించమని ఆజ్ఞాపిస్తాడు. శివుని ఆజ్ఞ ప్రకారం వారి స్థోమతకు తగ్గట్టుగా ఒక చిన్న ఆలయాన్ని నిర్మించాడు. 1311 వ సంవత్సరానికి చెందిన కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసినట్లు ఆలయంలో శాసనల ద్వారా అర్ధమవుతుంది. కాలక్రమేనా ఆలయం శిథిలావస్థకు చేరడంతో 1989లో జీర్ధోద్ధరణ చేపట్టారు. ఆలయ జీర్ణోదర్ధణ కోసం మేళ్లచెర్వుకు చెందిన గుండ్లపల్లి చంద్రమ్మ అనే భక్తురాలు లక్షల విరాళాన్ని నాడు అందచేసింది. పూర్వ కాలంలో ఈ ప్రాంతంలో పెద్ద చెరువు దాని అంచువెంబడి మేడి చెట్లు ఎక్కువగా ఉండేవి. అందుకే ఈ ప్రాంతాన్ని మేడిచెరువుగా పిలిచేవారు. కాలక్రమేనా మేళ్లచెర్వుగా స్థిరపడిపోయింది. ఈ క్షేత్రము అనేక విశిష్ఠతలకు నెలవు. ప్రధానంగా ఆ పరమేశ్వరుడు శివలింగంగా ఉన్నాడు. శివలింగం వెనుకభాగాన జడను పోలిన



గుర్తులు ఉండటం వలన అర్ధనారీశ్వరుడని పిలుస్తారు. ఇక్కడి మహిమాన్విత శివలింగం పుష్కరానికి ఒక అంగుళం చొప్పున పెరుగుతూ వస్తోంది. శివలింగం ముందు భాగంలో ఏర్పడుతున్న బొట్టులాంటి ఆకారాలే ఇందుకు నిదర్శనమనీ పండితులు చెప్పడం విశేషం.శిరస్సున గంగతో ఉద్భవించిన స్వామి శంభు లింగేశ్వర స్వామి.శివలింగం శిరస్సు భాగంలో మూడు వేళ్లు పట్టేంత రంధ్రం ఉంది. దీనినే గంగమ్మ స్థానంగా కొలుస్తారు. ఇక్కడి నుండి గంగాజలం నిత్యం ఊరుతూ ఉంటుంది. ఎంత జలాన్ని బయటకు తీసిన మళ్లీ జలంతో నిండిపోతుంది. భక్తులు ఈ జలాన్ని స్వీకరిస్తారు. ఏటా మహాశివరాత్రి పండుగ ఐదురోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతుంది. శంభులింగేశ్వరస్వామి ఆలయం ఆధ్యాత్మికతకు నిలయంగా మారుతుంది. ఐదురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో ఈ ప్రాంతమంతా జనసంద్రముగా మారిపోతుంది. శివరాత్రి రోజున ప్రత్యేక పూజలు, శివలింగోద్భావ అభిషేకాలు,శివ కళ్యాణోత్సవాలను ఇక్కడ వైభవోపేతంగా జరుగుతాయి.చివరిరోజున పవళింపుసేవ కన్నుల పండుగగా జరుగుతుంది. ఏటా ఫిబ్రవరి,మార్చి నెలలో మహాశివరాత్రి ఐదురోజుల పాటు వైభవంగా జాతర జరుగుతుంది.జాతర రోజుల్లో పది లక్షల మంది భక్తులు క్షేత్రానికి వస్తారు. భారీ లైటింగ్ ప్రభలు చూసేందుకు రెండు కళ్లు సరిసోవు. ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు రెండు రోజులు జరుగుతాయి. ఎడ్ల పందాలు మరో అట్రాక్షన్ ఈ పందాల్లో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రజలు వస్తుంటారు. లక్షలాది మంది రైతులు వస్తారు.టన్నుల కొద్ది బరువు ఉండే భారీ రాతి స్తంభాలను ఎడ్లకు కట్టి పోటీలను నిర్వహి స్తారు.గెలిచిన గిత్తల యజమానులకు లక్షల రూపాయల బహుమతులు అందచేస్తారు.రంగస్థల కళాకారులు ఆలనాటి నాటకాలతో ఆకట్టుకంటారు.

# జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ వారి ఆధ్వర్యంలో యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్ అను కార్యక్రమం మార్చి నెల 5 న ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ నల్లగొండ లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ ఏ2047 ఉద్దేశించి యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్‌లు, వక్తలు మరియు సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైన అవకాశమని తెలిపారు. ప్రతి ఈవెంట్‌కు మొదటి ద్వితీయ తృతీయ నగదు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు ఉంటాయని తెలిపారు. పెయింటింగ్, వ్యాస రచన, మొబైల్ ఫోటోగ్రఫీ , డిక్లమేషన్(వక్తృత్వ), కల్చరల్ ఫెస్టివల్- గ్రూప్ ఈవెంట్స్, సైన్స్ మేళ పోటీలు నిర్వహించడం జరుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా మరియు 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, యం.కె.నాయక్, డాక్టర్ జి.అమరావతి, డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ అరవింద, డాక్టర్ కె.సాలయ్య, డాక్టర్ మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# యువత నూతన ఆలోచనలు

## దేశ భవిష్యత్తుకు పునాదులు




భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలోని బోల్లపల్లి గ్రామంలో యంగ్ ఇండియా యంగ్ లీడర్‌షిప్ ఎన్జీవో ఆర్గనైజేషన్ 6వ సమావేశం జరిగింది. దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, యువత సమయాన్ని వృథా చేయకండి ఆలోచనలతో ముందుకు రండి ప్రతి అవకాశాన్ని నా కోసమే అనుకోండి. మీ ఆలోచన పంచుకునే ఇది ఒక వేదిక అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతి వ్యక్తిలో శక్తి ఉంటుందని, ఆ శక్తిని వాడినప్పుడు ఫలితం ఉంటుంది అని పేర్కొన్నారు. గోద సంపత్ కుమార్ మాట్లాడుతూ యూత్ వ్యసనాలతో కాలాన్ని వృథా చేయకండి. కాలంతో పోటీపడి విజయాలు సాధించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, శ్రవణ్ కుమార్, గ్రామ యువతీ, యువకులు పాల్గొన్నారు.

# 1టౌన్‌లో విద్యుత్ అంతరాయం

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః నేడు అనగా మంగళవారం సూర్యాపేట 1వ పట్టణంలో విద్యుత్ తీగల మరమ్మత్తుల కారణముగా ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని 1టౌన్ విద్యుత్ ఏఇ ఆర్ సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు. తిరుమలనగర్, ముత్యాలమ్మగుడి దగ్గరలో విద్యుత్ అంతరాయం ఉండనున్నట్లు పేర్కొన్నారు.

# ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని సోమవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సుమారు గంట పాటు, ఆలయ అర్చకులు ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# దేవాలయానికి విరాళం అందజేత







నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి వారల దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి 50,116 రూపాయలను సోమవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చిర్ర విజయ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఇమ్మడి జయకుమార్, సైరెడ్డి శంబారెడ్డి, ఇమ్మడి విజయకుమార్, తీగల ప్రీతం రెడ్డి, పేర్ల గంగరాజు, పాశం శ్రీనివాస్ రెడ్డి,దేశగాని మల్లయ్య, పాల్వాయి పరుశరాములు, మారోజు సదానంద చారి, పాలవరపు కృష్ణమూర్తి,చిలువేరు శివ,తీపి రెడ్డి లింగారెడ్డి,తీపి రెడ్డి దిలీప్ రెడ్డి,ఆకుల గణేష్, మారగాని వెంకటయ్య,పాశం కలమ్మ,శనిగల శైలజ,మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్ గౌడ్,నకిరేకంటి వెంకన్న,ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పులుపల్పుల చెరువులోకి నీళ్లు రావడం హర్షణీయం

## ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే చొరవతో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ఉదయ సముద్రం నుండి పులుపల్పుల చెరువులోకి నీళ్లు పంపించడం హర్షణీయం అని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఆదేశాలతో మండలంలోని పులిపల్పుల గ్రామం చెరువులోకి బ్రాహ్మణ వెళ్ళంల ప్రాజెక్టు ఉదయ సముద్రం నుంచి నీళ్లు రావడానికి కాల్వ పనులను గ్రామస్తులు, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉదయం సముద్రం ప్రాజెక్టు నుంచి పులిపల్పుల చెరువులోకి నీళ్లు పంపించాలని ఆయా గ్రామాల ప్రజలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి కాల్వ పనుల పరిశీలన చేయమని అదేశాలు జారీ చేశారన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి పులిపలుపుల చెరువులోకి నీళ్లు రావడానికి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకోనీ సొంత నిధులతో జెసిబిలతో కాల్వ తీయించి పులిపల్పుల చెరువులోకి నీళ్లు పంపిస్తున్నందుకు ఆయా గ్రామాల ప్రజలతో పాటు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోటి నారాయణ, గంగోరి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గోపగోని పాపయ్య, బొల్గూరి నరసింహ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు నింపేందుకు మునుగోడు ఎమ్మెల్యే చొరవ చూపాలి

## అక్షరం ఎన్జీవో అధ్యక్షుడు కోడి రాములు


మునుగోడు, మేజర్‌న్యూస్ : బ్రాహ్మణ వెళ్ళాంల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని చెరువులను నింపేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ చూపాలని అక్షరం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు కోడి రాములు విజ్ఞప్తి చేశారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల నల్గొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల చెరువులను నింపేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ఇందులో భాగంగానే నల్లగొండ మండలంలోని పలు చెరువులను నింపుతున్నారని తెలిపారు. చిట్యాల మండలం ఎలికట్టే మీదుగా కిస్టాపురం వరకు ప్రధాన కాలువ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రాజెక్టు నీటితో చెరువులు నింపాలని విజ్ఞప్తి చేశారు. కిష్టాపురం చెరువు నుండి ఇప్పర్తి, తాళ్ల వెల్లంల, మునుగోడు పెద్ద చెరువు తో పాటు పులిపలుపుల, గూడపూర్, చెరువులను గొలుసు కట్టు విధానం ద్వారా నింపే అవకాశం ఉంటుందన్నారు. చెరువులు నింపడం వలన భూగర్భ జలాలు పెరగడంతో బోర్ల ద్వారా సాగు చేసే రైతులకు మేలు కలుగుతుందన్నారు. ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల రైతులు తమ పొలాలకు నీళ్ల ట్యాంకర్ల ద్వారా పంటలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే విద్య, వైద్యం,రవాణా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగానే సాగునీటి విషయంపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



# మధురానగర్‌లో 24 గంటల అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

## నేడు లక్ష కదళీ ఫల అర్చన







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ హెచ్-బ్లాకులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సోమవారం 24 గంటలపాటు అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. ఆలయంలో మూడు రోజుల పాటు కొనసాగుతున్న మాఘమాస హనుమత్ వైభవ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం ఈ కార్యక్రమాన్ని ఉదయం 7 గంటలకు ప్రారంభించారు. మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ విధంగా అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం కొనసాగనుండగా, భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు. స్వామి వారి అద్భుత కావ్యాన్ని తనివి తీరా ఆస్వాదిస్తూ ఆయన కృపకు పాత్రులవుతున్నారు. ఈ సమయంలో ఇక్కడ ఇంత నిష్టతో కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని హనుమత్ స్వామి వారు స్వయంగా తమతోపాటు ఉండి ఈ పారాయణ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారనే భావన తమలో కలుగుతోందని ఈ సందర్భంగా పలువురు భక్తులు పేర్కొనడం విశేషం. ఇక మంగళవారం ఉదయం 7:30 గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుండి లక్ష కదలి ఫల (అరటి పండ్ల) అర్చన విశేషముగా జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, తిరిగి సాయంత్రం 6:30 గంటలకు స్వామి వారి తిరువీధి ఉత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, తోటకూర వెంకటరమణ తెలిపారు.

## సమాజంలో మేము సైతం అంటూ ఉస్మానియా ఆసుపత్రిలో

# శ్రమదానం చేసిన విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ధర్మాసుపత్రిగా పేరుగాంచిన ప్రభుత్వ ఆసుపత్రి. అక్కడి ఆసుపత్రికి నిత్యం అవుట్ పేషంట్,ఇన్ పేషంట్‌తోపాటు పేషంట్ సంబంధితులుకల్పి ప్రతి రోజు సుమారు రెండు వేల వరకు రోగులు,వారి సంబంధితులు వస్తుంటారు. దీంతో ఇక్కడి ఆసుపత్రి పరిసరాలు కాస్త గాడితప్పుతుంటాయి. దీనివల్ల రోగులు,వారి సంబంధితులు కూడ ఇక్కడ ఉండాలంటే కాస్త వెనుకడుగు వేస్తుంటారు. అందుకే విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు వారంలో లభించే వీకెండ్ రోజులో సమాజానికి ఉపయోగపడేందుకుగాను శ్రమదానం ద్వారా తగిన పనులు చేసేందుకు నడుంబిగించారు. ఆ ఐ.టి. ఉద్యోగులు చేసిన పని ఏమిటంటే.... ఆసుపత్రిలోని గోడలకు బ్రష్‌తో అందంగా పెయింటింగ్ వేయడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉండడంవంటి పనులు చేసి,సమాజ సేవలో తామేమి తక్కువ కామంటూ నిరూపించారు. ఇది అక్షరాల శనివారం ఉదయం ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి ఓ.పి.బ్లాక్సులోని గోడలకు పెయింటింగ్ వేయడం, ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.లు సూచించిన ప్రాంతాల గోడలవద్దకూడ అందంగా ఐ.టి. ఉద్యోగులు,హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సిబ్బందికూడ తగిన భాగస్వామ్యంఅయి,ఈ శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని,ఆసుపత్రి పరిసరాలనుకూడ పరిశుభ్రం చేసి, రోగుల్లో,వారి బంధువుల్లో,ఆసుపత్రి డాక్టర్ల, సిబ్బందిచేత, శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ వారినుద్దేశించి మాట్లాడుతూ నిత్యం కార్పొరేట్ కంపెనీల్లోని కంప్యూటర్లవద్ద ఎంతో బిజీగా గడుపుతూ విధులు నిర్వహించే ఐ.టి. ఉద్యోగులు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది శ్రమదానం కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని శ్రమదానం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఐ.టి.విద్యార్థులు సమాజంలో తాముసైతం అంటూ నిరూపించారని, ఇది ఎంతో గొప్ప విషయమని ఆయన అభినందించారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్, ఆర్.ఎం.ఓ. -1 డా.జయకృష్ణ, ఆర్.ఎం.ఓ. డా. మునవర్‌లుకల్పి 50కిపైగా ఐ.టి.ఉద్యోగులు,20 మంది హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సిబ్బందికల్పి 100 లీటర్లతో ఆసుపత్రి పాత గోడలకు పెయింట్ వేసి,గోడలను అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో డి. భారతి, సభ్యులు నేహా,ప్రీతం, ఆరిఫ్,తేజా,దివ్య,స్వర్ణ,కౌసల్య,ఉషా,హేమంత్,సూపర్‌వైజర్ వాజీద్ తితరులు పాల్గొన్నారు.

# బేబి జోనిత నృత్య ప్రతిభకు ప్రశంసలు!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃభూమింగ్‌డేల్ నృత్యాలయ డాన్స్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు రవీంద్రభారతిలో తమ నృత్యప్రదర్శన ఇచ్చారు. బాలల ప్రతిభకు మరింత మెరుగు పర్చుకునేందుకు రవీంద్రభారతిలో జరిగే నృత్యసంబరాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించింది భూమింగ్‌డేల్ సంస్థ.బేబి జోనిత(జోస్ఫిన్ బూమింగ్‌డేల్ నృత్యాలయ డాన్స్ అకాడమీ డైరెక్టర్ కుమార్తె బేబి జోనిత).భారత్ ఆర్ట్స్ అకాడమీ మహాశివరాత్రిని పురస్కరిం చుకుని నిర్వహించిన నృత్యసంబరాల్లో బేబి జోనిత తన నృత్యప్రతిభను చాటింది. సంస్థ బేబి జోనితను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించింది. భూమింగ్‌డేల్‌డైరెక్టర్ జోస్ఫిన్ ను సంస్థ ప్రశంసించింది. బాలలను కళాకారులుగా తీర్చిదిద్దుతున్నందుకు అభినందించారు అతిథులు.

# 'భంభం భోలే'...భారత్ ఆర్ట్స్ సంబరం!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః భంభం భోలే-శీర్షికన భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా బాలల సంప్రదాయ నృత్యాలు విశేషంగా అలరించాయి.ఈ వేడుక రవీంద్రభారతిలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు లలిత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 30మంది వివిధ నృత్య అకాడమీల గురువుల ఆధ్వర్యంలో వారి శిష్యబృందం నృత్యాంశాలను ప్రదర్శించారు. తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,శ్రీవాణి-విక్రం, చకిలం స్వప్న శ్రీనివాస్ , 30మంది నృత్యగురువులు అతిథులుగా హాజరయ్యారు. నృత్యగురువులను, బాలలను సంస్థ తరపున ఘనంగా సత్కరించి మెమెంటోలను ప్రదానం చేసారు.

# నృత్య గురువులకు సత్కారం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃవిజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ వ్యవస్థాపకులు నృత్యగురువు విజయమాధవి, విధిసాయిజ - ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సంప్రదాయ నృత్య,సంగీత వేడుకను నిర్వహించారు. రాందాసు తేజావత్ (అడిషినల్ డీసీపీ, ఈస్ట్ జోన్,ట్రాఫిక్), నటి రాగిణి, నటి జ్యోతిరెడ్డి, హెల్త్‌ఫిట్‌నెస్ మోటివేటర్ అనుప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. 13మంది నృత్యగురువులు అతిథులుగా హాజరయ్యారు. గురువులను, వారి శిష్యబృందాన్ని సంస్థ ఘనంగా సత్కరించింది. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి.

# ఘనంగా 'ప్రాజ్ఞిక' 9వ వార్షికోత్సవం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః ప్రాజ్ఞిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ 9వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.సంస్థ వ్యవాస్థపక అధ్యక్షులు ప్రవీణ్, ప్రధానకార్యదర్శి పారిజాత లు ఈ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సీల్‌వెల్ కార్పొరేషన్(బండారు సుబ్బారావు), గంగోత్రి కల్చలర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ వేడుకలను 'ప్రాజ్ఞిక' నిర్వహించింది.దేశభద్రతకై నిరంతర కృషిచేస్తున్న వైజ్ఞానికోత్తములకు ' ప్రాజ్ఞిక సీల్‌వెల్ ఎక్సలెన్సీ అవార్డు 2024' ను ప్రదానం చేసారు.శివపాల్ సింగ్, ఎంఎల్ నారాయణ,డా.ఎస్ఎస్ కళ్యాణ్ కమల్, డా.ఎన్వీ రామారావు, దయాకర్ రెడ్డి ముదిరెడ్డి-లకు ఈ అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. పూర్వ స్టేట్ ఎలక్షన్ కమిషినర్ సీ. పార్థసారథి ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దైవజ్ఞశర్మ, శరత్‌బాబు, మోహన్, పురుషోత్తం గౌడ్, మార్గం రాజేశ్ అతిథులుగా హాజరయ్యారు. మేరా భారత్ మహాన్ -శీర్షికన సీల్‌వెల్ స్వరాంజలి 12 పేరున ప్రముఖ గాయనీ గాయకులచే సినీసంగీత విబావరి నిర్వహించారు.సుజాత, పసుల లక్ష్మణ్ బి.శ్రీనివాస్,దేవాన్షి, షణ్ముఖ ప్రియ, లావణ్య, సరేశ్ కడలి, సింహ, ఏ.శ్రీనివాస్,సిద్ధు, కిషోర్,విక్కీ, సురేఖమూర్తి, మనోరమ -పాటలను ఆలపించారు.

# కెవికెలో పిఎం కిసాన్ సమ్మాన్ ప్రత్యక్ష బదిలీ ప్రత్యక్ష వీక్షణ



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని గడ్డిపల్లి శ్రీఅరబిందో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) నందు పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి కిసాన్ సమ్మేళనం పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా కెవికెలో భారత ప్రధాన మోదీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు సీనియర్ శాస్త్రవేత్త టి. నరేష్ తెలిపారు. ప్రధాని మోడీ బీహార్‌లోని భగల్పూర్‌లో కిసాన్ సమ్మాన్ నిధి పథకం యొక్క 19వ విడత నిధులను కే ంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసింది. దేశంలోని 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమచేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 70 లక్షలకు పైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర నుంది.రూ.1460 కోట్లకు పైగా నిధులు విడుదల అయ్యాయి. అనంతరం శాస్త్రవేత్త నరేష్ మాట్లాడుతూ భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉందని, వ్యవసాయంలో తీసుకవచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభాదాయకమని తెలిపారు. రైతులకు ఉపయోగపడే స్కీములను, సబ్సిడీలను అందిస్తుందన్నారు. కెవికె ఇంచార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.నరేష్ కెవికె జరిగే వివిధ కార్యక్రమాల గురించి, రైతులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాల గురించి రచైతులకు వివరించారు. కెవికెలో అందుబాటులో ఉన్న వివిధ ఉత్పత్తులైన జీవన ఎరువులు,విత్తనాలు,కూరగాయల నారు. పండ్ల మొక్కలు, వర్మీకంపోస్టు,అజోల్లా గురించి తెలియజేశారు.కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు నరేష్,కిరణ్, నరేష్,ఇప్కో కంపెనీ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు,పిపిఎల్ కంపెనీ ఏరియా మేనేజర్ సోమేశ్వరరావు, నరసింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది, లయోలా యూనివర్సిటి బియస్సీ అగ్రికల్చరల్ డిగ్రీ విద్యార్థులు,రైతులు,డీలర్స్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులను దుర్భాషలాడిన వారిపై కేసు నమోదు చేయాలి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యుడై ఉండి బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగుతూ ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కొంతమంది ఆర్యవైశ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్యులను దుర్భాషలాడిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేయాలని జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అధ్యక్షులు మీలా వంశీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు సూర్యాపేట పోలీసు స్టేషన్‌లో పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఇమ్మడి సోమనరసయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 13న జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అమరవాది ఆర్యవైశ్యులు ముసలివారు, వెదవలు సోషల్ మీడియాలో మాట్లాడుతున్నాని సంబోధించడం సరికాదన్నారు. ఆర్యవైశ్యుడై ఉండి ఆర్యవైశ్యులను కించపరచడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. 11 ఏండ్లు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉన్న ఆయన ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలన్నారు. సూర్యాపేట మున్సిపల్ స్థానం జనరల్ కాగా మన ఆర్యవైశ్యుడికి చైర్మన్ పదవి ఇస్తామని ఇవ్వకుంటే ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఆర్యవైశ్యులను గ్రూపులుగా విభజించి సిట్టింగులు వేయించి గెలవాలనుకోవడం దుర్మార్గమని ఇప్పటికైనా ప్రతి ఆర్యవైశ్యుడికి ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా సక్రమంగా బరిలో నిలిచి గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండా శ్రీధర్, చింత వెంకన్న, యామ సంతోష్, మహంకాళి శివ, తల్లాడ కృష్ణమూర్తి, మాద్గుల శంకర్, కొత్త వెంకటేశ్వర్లు, కర్నాటి వంశీ, కొత్త వెంకన్న, వంగవీటి రమేష్, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కలశ స్థాపనతో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీసత్యసాంబశివ స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీసత్యసాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక మండపంపై గణపతిపూజ పుణ్యాహవాచనం, కంకణదారణ, దీక్ష వస్త్రధారణ, రుద్రహోమం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురలీధర్ మాట్లాడుతూ ఈనెల 26 మహాశివరాత్రి సందర్భంగా 24 గంటలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తెల్లవారుజామున 6 గంటల నుండి 12 గంటల వరకు భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి మీ స్వహస్తాలతో అభిషేకం చేసుకోవచ్చన్నారు. మారేడు దళాలతో పూజ, శివలింగాకృతిలో దీపోత్సవం ఎదుర్కోలు మహోత్సవం, శివ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు బెలిదె అశోక్, యామా వెంకటేశ్వర్లు, యామ విజయలక్ష్మి, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శి బుక్క రాంబాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చి అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు సరైన న్యాయం జరుగుతుందని భావించినప్పటికి కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగలేదని అలాగే ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలను మీడియా ఎం ప్యానెల్ లిస్టులో చేర్చి, అందులో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రంలోని కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చామని ఇకనైనా ప్రభుత్వాలు కళ్లు తెరచి జర్నలిస్టులకు న్యాయం చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్లుజెఎఫ్ నాయకులు అయితబోయిన రాంబాబుగౌడ్, బుక్క రాంబాబు, పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, చలిగంటి పుల్లారావు, ఎరుకల సైదులు గౌడ్, లింగాల సాయి, నందిపాటి సైదులు, వెల్పుల ప్రవీణ్, రూథర్ బిక్షం, కృష్ణమూర్తి, పరమేష్, పుట్ట రాంబాబు, గూడపూరి ప్రభాకర్, షేక్ ఆసిఫ్, వల్దాస్ శంకర్, భాస్కర్, సురేష్, కంచర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : పిల్లలమర్రి చారిత్రక దేవాలయాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని దేవాలయ కమిటి చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ పిల్లలమర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మారేడు చెట్టు చుట్టూ రూ.40వేల వ్యయంతో రెయిలింగ్ పనులు చేయించారు. సోమవారం పూర్తయిన పనులను లక్ష్మీకాంత్ శృతి దంపతులు పరిశీలించి త్రికూటాలయంలో శివయ్యకు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి చైర్మన్ దంపతులను సన్మానించారు.

# సీపిఐ సీనియర్ కార్యకర్త మృతి

చింతలపాలెం,మేజర్‌న్యూస్‌: మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త ఉస్తేల సీతారాంరెడ్డి ( 85) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివార ం రాత్రి మృతిచెందాడు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సీతారాంరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మల్లారెడ్డిగూడెంలో జరిగినటువంటి భూపోరాటంలో తన అన్న వీరారెడ్డితో పాటు భూపోరాటంలో పాల్గొన్నారని, పార్టీకి ఎల్లప్పుడు అండగా నిలిచిన వ్యక్తి అని వారన్నారు. ఆయన మృతి సిపిఐకి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉస్తేల సృజన, నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, చింతిరాల రవి, అబ్దుల్‌పాషా, జియాలుద్దీన్, సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, చిన్న కొండారెడ్డి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల కేంద్రానికి చెందిన సీనియర్ ప్రాతికేయులు, ప్రెస్‌క్లబ్ ముఖ్య సలహాదారుడు తాటికొండ లక్ష్మణ్ తండ్రి తాటికొండ వెంకటయ్య ఇటీవల మృతిచెందడతో సోమవారం మండల కేంద్రంలో జరిగిన దశదిన కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొని వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడిమర్రి రంగనాథ్, మాజీ జడ్‌పిటిసి సెండెం శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్, మండల ప్రముఖులు, మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కడారు వెంకటేశ్వర్లు, శివ, సీనియర్ రిపోర్టర్ గురవయ్య, భిక్షం ,గోరంట్ల శ్రీనివాస్,, ఉపేందర్, కుర్ర గోపి, సుందరయ్య, షేక్ అబ్దుల్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దామరచర్ల,మేజర్‌న్యూస్‌: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి చెందిన సంఘన సోమవారం మండలంలోని వాడపల్లి గ్రామశివారులో చోటు చేసుకుంది.ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం దాచేపల్లి మండలం శ్రీనగర్‌కాలనీకి చెందిన శంకరశెట్టి వెంకటచంద్రశేఖర్‌రావు (38) అను తన మోటార్ సైకిల్‌పై దామరచర్లకు వెళ్తుండగా వాడపల్లి గ్రామ శివారులోని హర్యానా దాబా వద్దకు వచ్చేసరికి అదే సమయంలో అతని వెనుక నుండి వస్తున్న లారీని లారీ డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడుపు కుంటూ వచ్చి మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో చంద్రశేఖర్‌రావు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చ దివి మంచి మార్కులు సాధించాలి

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్‌: త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచిపేరు తీసుకరావాలని మండల విద్యాధికారి వెంకటరెడ్డి కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఫేర్వెల్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరీక్ష సమయంలో విద్యార్థులు ప్రణాళికబద్ధంగా ఏకాగ్రతతో చదవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి

## - రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాబోవు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగు 10వ తరగతి పరీక్షలు సన్నద్ధంగా జరిగేందుకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన జిల్లాలోని చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 266 పాఠశాలల నుండి 8,631 మంది విద్యార్థులు హాజరవుతారని, దానికి అనుగుణగన్ 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా త్రాగునీరు, వైద్య సదుపాయం, కరెంటు సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయంలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఇన్విజిలేటర్స్ పూర్తి అవగాహనతో వెలిగేలా విద్యార్థుల ముందుటనే ప్రశ్నపత్రాలను తెరిచి వారి యొక్క సంతకాలను సంబంధిత షీట్‌లో సేకరించేలా చూడాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత విద్యార్థులు రాసిన ఆన్సర్ షీట్లు చాలా పగడ్బందీగా ప్యాక్ చేసి సంబంధిత పోస్ట్ ఆఫీసులో సమర్పించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో కానీ ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే విద్యాశాఖ అధికారి లేదా జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఏసిజిఇ రఘురాం రెడ్డి, డిఇసిబి సెక్రటరీ పాండు నాయక్, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పై పోరాడే వ్యక్తి సర్వోత్తమ రెడ్డి

## - చందా మహేందర్ గుప్తా

భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురమ్ బలరాం ఆధ్వర్యంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా భువనగిరి పట్టణంలో పలు విద్యాసంస్థలలో ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ ప్రబారి వట్టిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా పులి సర్వోత్తమ్ రెడ్డి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని వారు విద్యార్థి దశ నుండే ఏబీవీపీ విద్యార్థి పరిషత్‌లో పనిచేశారని, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలలో పాలుపంచుకొని ఉద్యమాలు నిర్వహించారని, అలాగే ఉపాధ్యాయుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వంలో వారికి తగిన విధంగా న్యాయం చేయగలరని అటువంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉపాధ్యాయులు వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, ఎన్నికల అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక, సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పాదరాజు ఉమా శంకర్ రావు, వైజయంతి, నీలం రమేష, దేవరకొండ నరసింహాచారి, నల్ల మాస వెంకటేష్, మేడి కోటేష్, ఆకుతోట రామకృష్ణ, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, యాట వెంకటేష్, కొల్లోజు సతీష్, మంగు నరసింహారావు, నామోజు రాజు చారి, గౌటి రాజేష్,కానుకుంట్ల రమేష్, తుమ్మల నాగేష్, కొలిచాలిమా మల్లికార్జున్, పెంట బోయిన, నాగరాజు, కానుకుర్తి నవీన్, ఎరుపుల శివ తదితరులు పాల్గొన్నారు.




# సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు

## డిప్యూటీ తాసిల్దార్ కల్పనకు మెమో జారీ

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు





తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ సమయపాలన పాటించి, తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు హెచ్చరించారు.సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కోర్టు కేసు రిజిస్టర్ ని సక్రమంగా నిర్వహించలేదని నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ తహసిల్దార్ కల్పనకు మెమో జారీ చేశారు.అనంతరం తహసిల్దార్ దేశ్య నాయక్ తో రివ్యూ నిర్వహించారు.కార్యాలయ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.పాలన పాటించని అధికారులకు చర్యలు తప్పవని అన్నారు. కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా పాటించాలని సూచించారు.రిజిస్ట్రేషన్ కు వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట పదార్థాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.ప్రతిరోజు ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.పదవ తరగతి విద్యార్థులకు రాబోవు పరీక్షలపై పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు .అనంతరం మాదాపూర్ గ్రామంలోని పల్లె దావాఖానాలో రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చిన మహిళలతో ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ జరుగుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ప్రైవేట్ హాస్పిటల్ లోకి వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# దళిత అభ్యర్థి దామెర బాబురావును ఎమ్మెల్సీగా గెలిపించండి : విశారదన్ మహరాజ్






నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజక వర్గ ధర్మ టీచర్స్ యూనిటీ (డిటియు)తరఫున టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దామెర బాబురావును గెలించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసి రాష్ట్ర కో-ఆర్డినేటర్ : విశారదన్ మహారాజ్ అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిసారి అగ్రకుల ఆధిపత్య యూనియన్లకు సంబంధించిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులే నిలబడి శాసనమండలికి వెళుతూ ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను గాని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి గాని ఏ మాత్రం పాటుపడకుండా వారి వ్యక్తిగత స్వలాభం కోసం, వారి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి మాత్రమే వారు శాసన మండలికి వెళుతున్నారని తెలిపారు. మొట్టమొదటిసారిగా ధర్మ టీచర్స్ యూనిటీ ఒక అణగారిన వర్గాల అభ్యర్థిగా తనను ఎమ్మెల్సీ బరిలో నిలపడం జరిగిందని అన్నారు. ఇది చాలా హర్శించదగిన విషయం అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపించాల్సిందిగా ఆయన నియోజకవర్గ ఉపాధ్యాయ లోకాన్ని కోరారు. అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థి దామెర బాబురావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించడానికి 100 శాతం కృషి చేస్తానని మీ అందరికీ మాటిస్తున్నాను అన్నారు. ఈ సమావేశంలో డిటియు బాధ్యులు లింగమల్లు యాదవ్, ఉపేందర్, మామిడి శంకర్, నాగయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, భిక్షమయ్య, జమదగ్ని, నాగరాజు, వాసు, షాబోద్దీన్, డేవిడ్, రాజు పాల్గొన్నారు.

# శివాలయంలో ఉత్సవ సేవ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

